# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

సెప్టెంబర్ నెల కాపీ

**నెలవారీ పత్రిక**

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షుని పిలుపు మేరకు

## మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ






Dr.తిరివీధి వేణుగోపాల్
Founder President




## వరద బాధితులకు

## వాసవి జాగృతి క్లబ్‌ల సహాయ, సహకారాలు

మన సంస్థ యొక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి

VASAVI JAGRUTI INTERNATIONAL

అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం :
92981044599
9281144599



VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥ చింతల శ్రీనివాస్ **

VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బిడ్డలం అయిన మేము నిస్వార్ధ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కుల, మత, ప్రాంత, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లౌమ్
వమ్ వాసవి కన్యకే మహ్యం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యే నమః


Vasavi Jagruti International
ISO 9001-2015 Certified Service Organisation
Regd no.113/2024
SOCIETY REGISTRATION IN INDIA
12A 80G REGISTRATION
TAX
ISO
International Organization for Standardization
CSR
CORPORATE SOCIAL RESPONSIBILITY
TAX BENEFITS IN INDIA
All Donations to SERUDS are tax exempted under section
80G
OF THE INCOME TAX ACT.
NITI Aayog
DARPAN
MH/2019/0245354
Registrations & Permissions


Vasavi Jagruti International
ISO 9001-2015 Certified Service Organisation
Regd no.113/2024
GOLD CARD
MASTER CARD
VASAVI JAGRUTI INTERNATIONAL
Regd. No. 113/2024
BORN TO SERVE
INTERNATIONAL
Blood Group : B+
Contact No : 9866833007
Address : Tiriveedhi Venugopal
#4-10, Sri Varalakshmi Nilayam,
Atlurivari Street,
JANGAREDDIGUDEM - 534447
Eluru Dist., A.P.
Alternate Contact No : 9912733007
VASAVI GOLD CARD
VASAVI MASTER CARD
ACCEPTED HERE


Vasavi Jagruti International
ISO 9001-2015 Certified Service Organisation
Regd no.113/2024
Club Supplies





వాసవి జాగృతి ఇంటర్నేషనల్
ISO 9001:2015 Certified Service Organization
రిజిస్టర్ నెం. 113/2024
కళ్యాణమస్తు
ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

## దసరా సందర్భముగా జూమ్ ద్వారా మహిళలకు పాటల గానామృతం




ది. 24-9-24 నుండి 28-9-24 వరకు ఉదయం 11 గం॥ల నుండి 12:15 ని॥ల వరకు దసరా నవరాత్రుల సందర్భముగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అమ్మవారి పాటలు నేర్చుకోవాలి అనుకుంటున్న మహిళలందరికీ జూమ్ ద్వారా దేవి గానామృతం అమ్మవారికి సంబంధించిన పాటల శిక్షణా కార్యక్రమంలో దుర్గాదేవి, లలితా దేవి, అన్నపూర్ణాదేవి, గాయిత్రిదేవి, లక్ష్మీదేవి, రాజరాజేశ్వరీదేవి, బాలా త్రిపురసుందరీ దేవి, సరస్వతిదేవి  పాటలను నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం కొల్లా శాంతి గారి సారధ్యంలో నిర్వహించారు. ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ డా॥ తిరివీధి వేణుగోపాల్ గారు కొల్లా శాంతి గారికి, ట్రైనర్స్ నకు అభినందనలు తెలియచేసారు.





## స్వర్గీయ నూకల లింగమూర్తి గారి సంతాప సభలో ఫౌండర్ అధ్యక్షులు



ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు మహాదాత శ్రీ స్వర్గీయ నూకల లింగమూర్తి గారి సంతాప సభకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ డా॥తిరివీధి వేణుగోపాల్ గారు, దారా శ్రీనివాస్ గారు, నాగరాజు గారు మరియు జాగృతి సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు




మన ఆర్యవైశ్య వ్యాపార సంస్థలలో, కంపెనీలలో, షాపింగ్ మాల్స్‌లో, ఫ్యాక్టరీలలో ఉద్యోగ అవకాశాలు మన ఆర్యవైశ్య యువతీ యువకులకు కల్పించాలనే ఉద్దేశ్యంతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వెబ్ సైట్‌లో ఉద్యోగ ఖాళీలను పొందుపరచడం జరిగింది. మీ వ్యాపార సంస్థలలో ఉద్యోగాలు ఇవ్వాలనుకున్నా, ఉద్యోగము కావాలనుకున్న వారు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వెబ్‌సైట్ పరిశీలించి ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

## సి.యస్.ఆర్ రిజిస్ట్రేషన్ అందిపుచ్చుకున్న వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థ

హైటెక్ హంగులతో, అత్యంత అధునాతనంగా ఆరంభించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థకు భారత దేశ ప్రభుత్వము నుండి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ CSR రిజిస్ట్రేషన్ వచ్చినది అని మీ అందరికీ తెలియచేయుటకు ఆనందంగా ఉన్నది.




GOVERNMENT OF INDIA
MINISTRY OF CORPORATE AFFAIRS
OFFICE OF THE REGISTRAR OF COMPANIES

Dated : 13-09-2024

NOTE - THIS LETTER IS ONLY AN APPROVAL FOR REGISTRATION OF THE ENTITIES FOR UNDERTAKING CSR ACTIVITIES.

To,
VASAVI JAGRUTI INTERNATIONAL SOCIETY , D.No.17-175, Shantigram,Indraprasta, Vatluru,Eluru,AP13,AP,534007

**Subject:** In Reference to Registration of Entities for undertaking CSR activities
**Reference:** Your application dated 13-09-2024 (SRN-F98528607)

Sir/Madam,

With reference to the above, it is informed that the entity has been registered for undertaking CSR activities and the Registration number is CSR00078624. Please refer the registration number for any further communication.

Registrar of Companies

ROC-DELHI

**Note:** The corresponding form has been approved and this letter has been digitally signed through a system generated digital signature.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నందు సభ్యత్వం పొందడానికి ప్రక్కన ఉన్న QR కోడ్ ద్వారా సభ్యత్వ రుసుము పంపి, ఆ స్క్రీన్ షాట్‌ని 9281044599 నెంబరుకు వాట్సాప్ చేయండి. జీవితకాల సభ్యత్వాన్ని పొందండి.


## ఉచిత ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక గ్రూపులు వాసవి జాగృతి వారి ఆధ్వర్యంలో

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులతో, మీ అందరి సపోర్ట్‌తో అర్యవైశ్య వధూవరుల పరిచయ వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించి, 1000 మంది సభ్యులతో చక్కటి క్రమశిక్షణగా, దిగ్విజయముగా కొనసాగుతుంది.




ఆర్యవైశ్య సభ్యుల కోరికపై విడాకులు తీసుకున్న లేదా భాగస్వామి లేకపోయిన వారికి పునర్వివాహం చేసుకోవాలనే వారి కోసం వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కళ్యాణమస్తు 2 లైఫ్ అనే పేరుతో వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించడం జరిగింది.

## ఫౌండర్ మెంబర్స్ గా ముందుకు వచ్చిన వారిలో మరికొందరు



An.అడ్డగిరి రవికుమార్
An.ధనలక్ష్మి సౌజన్య
విజయవాడ



An.సింహాద్రి వేణుగోపాలరావు
An.శ్రీలక్ష్మి
విజయవాడ



An.పులిపాటి శ్యామలరావు
విజయవాడ

## పేద ఆర్యవైశ్య చిరు వ్యాపారులను ఆదుకునే సహకారి పథకం

మన జిల్లాలో ఇటీవల వరదలకు అనేక ప్రాంతాలలో ఇళ్ళు, షాపులు వర్షాలకు మునిగి





అనేక మంది ఇబ్బందులు పడ్డారు. వారికి సహాయం చేసే నిమిత్తం వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ డా॥తిరివీధి వేణుగోపాల్ గారు ఆలోచించి ఒక మంచి పథకం రూపొందించారు. ఆ పథకం పేరు సహకారి. ఈ పథకం ద్వారా పేద ఆర్యవైశ్య చిరు వ్యాపారులకు 10,000 రూ॥లు వడ్డీ లేని రుణం దాతల సహకారంతో ఇవ్వబడును. ఈ రుణం తీసుకున్న ఆర్యవైశ్య చిరు వ్యాపారులు నెలకి 1000 రూ॥ల చొప్పున ఎటువంటి వడ్డీ లేకుండా 10 నెలలులో తిరిగి చెల్లించాలి. ఈ పథకం ముందుగా మన ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఇబ్బందులు పడుతున్న ఆర్య వైశ్య చిరు వ్యాపారులకు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది.




## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీసు నందు వినాయక చవితి పూజా కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్ నందు ఆర్యన్ డా॥తిరివీధి వేణుగోపాల్ గారి పిలుపుమేకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భముగా మట్టి వినాయకుని ప్రతిష్టించి, వినాయక చవితి పూజను వాసవి జాగృతి ఫ్యామిలీ మెంబర్ సౌజన్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.







## వరద భాధితులకు దోమతెరలు పంపిణీ చేసిన వాసవి జాగృతి క్లబ్ గర్తపురి

వాసవి జాగృతి క్లబ్ గర్తపురి సభ్యులు, జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం సహకారంతో వరద ప్రభావిత లంక గ్రామాలలో మంగళవారం దోమ తెరలు అందించారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్




ఐ.సి.సి మెంబర్ ఆర్యన్ రంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక లంక గ్రామాలలో వరదలకు నష్టపోయిన శివరామపురం, తిప్పలకట్ట, కిష్కిందపాలెంలోని వరద భాధిత కుటుంబాలకు 500 దోమతెరలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ఐ.సి.సి మెంబర్ ఆర్యన్ తుమ్మల వెంకట సాయి, జిల్లా అధ్యక్షులు గుడివాడ వెంకటేశ్వరరావు, నంబూరు నాగభూషణం, బొలిశెట్టి సుబ్బారావు, సంకా శ్రీనివాసరావు, బొలిశెట్టి పాపారావు, సంకా శివరామమూర్తి, వెల్లటూరు వెంటటేశ్వరరావు పాల్గొన్నారు.

## 150 అడుగుల విఘ్నేశ్వరున్ని దర్శించుకున్న ఫౌండర్ అధ్యక్షులు

విజయవాడలో ఏర్పాటు చేసిన 150 అడుగుల వినాయక విగ్రహామును ప్రతిష్టించినారు. ఈ కార్యక్రమానికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ తిరివీధి వేణుగోపాల్ గారు విచ్చేసి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త ముక్తేశ్వరరావు, సీతారామయ్య, కొత్త అంజి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి జాగృతి క్లబ్ పిడుగురాళ్ళ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ




వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ అయిన వాసవి జాగృతి క్లబ్ పిడుగురాళ్ళ ఆధ్వర్యంలో జూలకంటి ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సోమవారం ఉదయం పిడుగురాళ్ళ 23వ వార్డులోని ఎస్.టి కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు లాంగ్ నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ నూతన సంస్థ వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ద్వారా పేదలకు మరింత సేవలు అందించాలని కోరుతూ... ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ నాయకులు డా॥జూలకంటి శ్రీనివారావు, విద్యాశాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ చింతా వెంకట రామారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ గర్రె నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పతంగి అమర్, పాఠశాల అధ్యాపకులు మేరి రత్నకుమారి, వి.వెంకటేశ్వర్లు, హెప్సిబా, ఓ.వెంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ



వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ వారు ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ డా॥తిరివీధి వేణుగోపాల్ గారి పిలుపుమేకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భముగా మట్టి వినాయక బొమ్మల విగ్రహాలు తయారు చేయించి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ , సెక్రటరీ, ట్రెజరర్ మరియు జాగృతి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన వాసవి జాగృతి క్లబ్ భీమవరం



భీమవరంలో స్థానిక వీరమ్మ పార్క్ సెంటర్ వద్ద వినాయక చవితి సందర్భముగా వినాయకుని మట్టి విగ్రహాలు, వ్రతకల్ప పుస్తకములు ఉచిత పంపిణీ కార్యక్రమం వాసవి జాగృతి క్లబ్ భీమవరం వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధ్యక్షులు శ్రీ కోటికలపూడి గోవిందరావు (చినబాబు) గారు మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ గారు, నాయకులు, లీడర్లు, క్లబ్ అధ్యక్షులు పత్రిపాటి శ్రీనివాస్, కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు పాల్గొన్నారు.



## వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు ఎకో ఫ్రెండ్లీ వినాయకులని ప్రతిమలు పంపిణీ




పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు స్థానిక వెంకటేశ్వర జ్యూయలర్స్ వద్ద వినాయక చవితి సందర్భముగా మట్టి వినాయక బొమ్మలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవ్వాజి ఉమావెంకటేష్, కొనకళ్ళ ప్రసాద్, దారా శ్రీనివాస్, బచ్చు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు ఎకో ఫ్రెండ్లీ వినాయకులని ప్రతిమలు పంపిణీ

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు ఆర్యన్ డా॥తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు వినాయక చవితి సందర్భముగా మట్టి వినాయక బొమ్మలు ప్రత్యేకంగా తులసి విత్తనాలు కూడా కలిపి ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు తయారు చేయించి పంపిణీ చేయడం జరిగింది. విగ్రహాలు స్పాన్సర్ చేసినవారు ఆర్యన్ నూకల వెంకట సాంబశివరావు గారికి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ ఆలమూరి అమర్‌నాథ్ గారు, ఆలమూరి వాణి గారు, జిల్లా కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్యసాయిబాబు గారు, జిల్లా కోశాధికారి వాకచర్ల ప్రశాంత్ గారు, క్లబ్ కార్యదర్శి వాకచర్ల చంద్రిక, ఫౌండర్ మెంబర్ దారా కరుణశ్రీ గారు, ఆలమూరి ధనలక్ష్మీ గారు పాల్గొన్నారు.














## టీచర్స్ డే సందర్భముగా గురువులకు సన్మానాలు- వాసవి జాగృతి క్లబ్ గర్తపురి

గుంటూరులో గల చలమయ్య కాలేజ్ నందు వాసవి జాగృతి గర్తపురి వారి ఆధ్వర్యంలో టీచర్స్‌డే సెలబ్రేషన్స్ నిర్వహించి, గురువులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛార్టర్ గవర్నర్ An.రంగా రత్నశ్రీ గారు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఐ.సి.సి An.రంగా చంద్రశేఖర్ గారు, క్లబ్ అధ్యక్షు, కార్యదర్శి, కోశాధికారులు వాసవి జాగృతి క్లబ్ గర్తపురి సభ్యులు, కాలేజ్ యాజమాన్యం పాల్గొన్నారు.












విగ్రహాలు కావలసిన వారు
**9281044599** నెంబరుకు సంప్రదించండి




## వరద బాధితులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేసిన ఫౌండర్స్ క్లబ్ విజయవాడ

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న 1500 మందికి పులిహోర, పెరుగు అన్నం ప్యాకెట్లను వరద భాదితులకు పందచం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్‌నాధ్ గారు, జిల్లా కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ గారు, ఫౌండర్ మెంబర్ ఆర్యన్ దారా కరుణశ్రీ గారు, గార్లపాటి కరుణాకర్, చక్రధర్ మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలందరికీ ధన్యవాదాలు తెలియచేశారు.







## డిసెంబర్ 31 లోగా కొత్త క్లబ్ స్థాపిస్తే ఉచితంగా క్లబ్ సప్లయిస్- ఫౌండర్ ప్రెసిడెంట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 31వ తేదిలోగా 30 మందితో కొత్త క్లబ్‌ని స్థాపించినట్లయితే క్లబ్ సప్లయిస్( అమ్మవారి ఫోటో, బ్యానర్, పిన్స్, ప్రెసిడెంట్ కాలర్, ఛార్టర్, ఛార్టర్ పిన్స్, 3 జెండాలు) పూర్తి ఉచితంగా అందచేయడం జరుగుతుంది. కనుక ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులందరూ ఉపయోగించుకోవలసినదిగా ఫౌండర్ అధ్యక్షులు తెలిపారు.


















## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పెరుగు ప్యాకెట్ల పంపిణీ

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో సుమారుగా 3000 మందికి పెరుగు ప్యాకెట్స్ వరద భాదితులకు పండచం జరిగింది. ఈ కార్యక్రమంలో మఖ్యఅతిధిగా జిల్లా గవర్నర్ ఆలమూరి అమర్‌నాధ్ గారు పాల్గొని దాతలందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. జిల్లా కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్యసాయిబాబు గారు, జిల్లా కోశాధికారి వాకచర్ల ప్రశాంత్ గారు, డిప్యూటీ గవర్నర్ వనమా విశ్వేశ్వరరావు గారు, ఫౌండర్ మెంబర్ దారా కరుణశ్రీ గారు మరియు సభ్యులు పాల్గొన్నారు.









## వరద భాదితులకు సహాయం చేసిన వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్

వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ వారి ఆధ్వర్యంలో బాపులపాడు మండలంలో వరద భాధితులకు టవల్స్, లుంగీలు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ , సెక్రటరీ, ట్రెజరర్ మరియు జాగృతి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో లస్సీ, బట్టర్ మిల్క్ పంపిణీ









వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో **500** మందికి బట్టర్ మిల్క్ మరియు లస్సీ ప్యాకెట్లను వరద భాదితులకు పండచం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఆలమూరి అమర్‌నాధ్ గారు పాల్గొని దాతలందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. జిల్లా కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్యసాయిబాబు గారు, జిల్లా కోశాధికారి వాకచర్ల ప్రశాంత్ గారు, డిప్యూటీ గవర్నర్ వనమా విశ్వేశ్వరరావు గారు, ఫౌండర్ మెంబర్ దారా కరుణశ్రీ గారు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శి గారి ద్రవ్య సహాయంతో వరద భాధితులకు ఆహార పంపిణీ








వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్యసాయిబాబు గారి ద్రవ్య సహాయంతో వరద భాదితులకు ఆహార పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియచేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగద్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమః

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాధ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.

భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన

నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందుతున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక

పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరాచార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్షత్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అందచందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.

కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన

భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. **612** గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని **102** గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజుగారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై, వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి **612** గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న **612** గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగ్నిప్రవేశం చేస్తున్న ఈ **102** గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనంతో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై **103** అగ్ని గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ **102** గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది. అంతేకాక ఈ **102** గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం **2628**వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.

వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మి

**సర్వేజనా సుఖినో భవంతు**